
శశిబాల
బాలల నీతి కథలు
స్వర్ణ శైలజ దంట

# విషయసూచిక

1. తల్లి మనసు
2. అందం
3. గులాబీ బాల
4. మానవ ధర్మం
5. ధనరాజు అత్యాశ
6. దానగుణం
7. తెలివైన లేడి
8. భయం - భక్తి
9. శ్రమకు తగ్గ ఫలితం
10. రంగడి దానగుణం
11. యువరాజు స్వయంవరం
12. గొప్ప పూజ
13. ఆనందుడి సమస్య
14. ఫలితం
15. నిర్ణయం
16. హేతువర్మ ఆనందం
17. విజయుడి సంపద
18. కుందేలు అందం
19. స్వశక్తి
20. చెడపకురా చెడేవు
21. చిట్టి కాకి
22. నిజమైన ఆనందం
23. ఆవుల తెలివి
24. పరోపకారం
25. పరుల సొమ్ము
26. ఉచితం
27. స్నేహం
28. గుర్తింపు

**స్వర్ణ శైలజ దంట**

# తల్లి మనసు

పూర్వం మగధ దేశాన్ని చంద్రవర్మ అనే రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. తన పదేళ్ళ వయసులోనే రాజు తన తండ్రిని కోల్పోయాడు.

చంద్రవర్మ తల్లి ఎంతో సమర్థవంతంగా రాజ్యాన్ని శత్రువుల చేతికి చిక్కనీయకుండా మంత్రులు, సైన్యాధ్యక్షుల సహాయంతో రాజ్యపాలన చేసింది.

చంద్రవర్మకి పద్దెనిమిదేళ్ళు వచ్చిన తర్వాత అతడిని రాజుగా పట్టాభిషేకం చేయించింది.

ఏమైనా క్లిష్ట సమస్యలు వచ్చినపుడు తన కొడుకు పక్కనే వుంటూ తగిన సలహాలు ఇస్తుండేది.

చంద్రవర్మకి తన తల్లంటే అమితమైన ప్రేమ. ఆమెకు తన ప్రక్కనే ఒక సింహాసనం ఏర్పాటు చేసి రాజమాతగా గౌరవించాడు. అలా ఎన్నో సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు.

చంద్రవర్మకి ముప్ఫైఏళ్ళ వయసు వచ్చింది. రాజమాతకి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చాయి. ఎంతమంది వైద్యులను పిలిపించినా ఆమెకి వచ్చిన వ్యాధి ఏమిటో కనిపెట్టలేకపోయారు.

రెండు నెలలు మంచం మీద వుండి రాజమాత మరణించింది. చంద్రవర్మ దుఃఖానికి అంతులేకుండా పోయింది. తనని ఎంతో కష్టపడి పెంచి, పెద్దచేసిన తన తల్లి జ్ఞాపకార్థం ఆవిడ నిలువెత్తు బంగారు విగ్రహం చేయించి, తన రాజ్యంలో ప్రతిష్ఠించాలనుకున్నాడు.

ధనాగారంలో వున్న మొత్తం ధనం, బంగారం, వజ్రాలు, పచ్చలు, కెంపులు, రత్నాలు, ముత్యాలు... అన్నీ వుపయోగించి బ్రహ్మాండమైన విగ్రహం చేయించాలనుకున్నాడు.

తన రాజ్యంలో ఉన్న గొప్ప శిల్పకళాకారుల్ని పిలిపించమని మంత్రి సుబుద్ధికి ఆజ్ఞాపించాడు.

సుబుద్ధి చాలా వివేకవంతుడు ముందుచూపు ఉన్నవాడు. రాజుగారి

**శశిబాల**

# దానగుణం

మత్స్య దేశాన్ని కీర్తిసేనుడు అనే రాజు పరిపాలించేవాడు. ఒకరోజు మహారాజుకి తన రాజ్యంలో 'గొప్ప దానగుణం' కలిగిన వ్యక్తి ఎవరో తెలుసుకోవాలనిపించింది. వెంటనే తన భటులను వేర్వేరు ప్రాంతాలకు పంపించి, 'తన రాజ్యంలో గొప్ప దానగుణం కలిగిన వ్యక్తికి పదివేల వరహాలు, అలాంటి వ్యక్తిని తన దర్బారుకు తీసుకుని వచ్చిన వారికి వెయ్యి వరహాలు బహుమతిగా ఇస్తానని' దండోరా వేయించాడు.

రోజూ రాజ దర్బారుకి ఎంతోమంది వస్తూండేవారు. అందులో బీదలకి అన్నదానం చేసేవారు, వస్త్రదానం చేసేవారు, ఉచితంగా విద్యాదానం చేసేవారు వుండేవారు. వారందరికీ మహారాజు ఒక ప్రశ్న అడిగేవాడు. "మీరు ఎందుకు దానధర్మాలు చేస్తున్నారు" అని.

దానికి కొంతమంది పుణ్యం సంపాదించుకోవడానికి అని, కొంతమంది తాము చేసే దానం వలన తమ పిల్లలకు మంచి జరుగుతుందని, మరికొంతమంది ఈ జన్మలో మంచి కార్యాలు చేస్తే వచ్చే జన్మలో మంచి జీవితం దొరుకుతుందని, అందుకే దానధర్మాలు చేస్తున్నామని చెప్పేవారు. కొంతమంది చనిపోయిన తమ కుటుంబ సభ్యుల పేర్లమీద అన్నదానం చేస్తే వాళ్ళ ఆత్మలకి శాంతి కలుగుతుందని, స్వర్గంలో ప్రవేశం కలుగుతుందని సమాధానాలు ఇచ్చేవారు.

కీర్తిసేనుడికి ఈ సమాధానాలు ఏవీ పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. వచ్చిన వారందరికీ కొంత ధనం ఇచ్చి పంపించేసేవాడు.

ఒకరోజు మాధవుడనే వ్యక్తి మహారాజుని కలుసుకోవడానికి వచ్చాడు. అతని వెంట 'రంగడు' అనే ఎనభై ఏళ్ల వృద్ధుడు ఉన్నాడు. అతని మొహంలో దైన్యం, వేసుకున్న అతుకుల బట్టలు... ఆ వృద్ధుడి బీద పరిస్థితికి అద్దం పడుతున్నాయి. కీర్తిసేనుడు కుతూహలంగా వాళ్ళిద్దర్నీ చూస్తున్నాడు.

మాధవుడు మహారాజుకి వినయంగా నమస్కారం చేస్తూ...

"మహారాజా! ఈయన పేరు రంగడు. తనింట్లో పండించే కాయగూరల్ని అమ్ముతూ, వచ్చిన డబ్బుతో తనూ, తన భార్య బ్రతుకుతూ ఉంటారు.

చుట్టుప్రక్కల ఎవరింట్లో ఎవరికి కష్టం వచ్చినా భార్యాభర్తలు ఇద్దరూ వెళ్ళి

**స్వర్ణ శైలజ దంట**

# రంగడి దానగుణం

పూర్వం అవంతీ దేశాన్ని సునందవర్మ అనే రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. అతనికి దైవభక్తి ఎక్కువ. తన దేశానికి వచ్చే సాధువులను, పండితులను ఆదరించి, వారివద్ద ధర్మ సూత్రాలను తెలుసుకునేవాడు.

హిమాలయాల నుంచి వచ్చిన శివానందస్వామి ప్రతి ఊరూ తిరుగుతూ, ప్రజలందరికీ ధర్మ బోధనలు చేస్తూ అవంతీ దేశానికి వచ్చారు.

సునందవర్మ ఆయనకు భక్తిశ్రద్ధలతో మర్యాదలు చేశాడు.

శివానందస్వామి మహారాజుకి వచ్చిన ధర్మ సందేహాలను తీరుస్తూ “మనుషులు కొంత స్వార్థ చింతన తగ్గించుకుని, దానధర్మాలు చేస్తూ వుంటే సుఖ శాంతులు పొందుతారని, దానివలన దేశం కూడా సుభిక్షంగా వుంటుంది” అని చెప్పాడు.

ఆ మాటలు సునందవర్మని బాగా ఆకర్షించాయి. వెంటనే సైనికులను ప్రతి ఊరికీ పంపించి, తనదేశంలోని ప్రజలంతా తమ స్థాయికి తగినట్టు దానధర్మాలు చెయ్యాలని, లేకపోతే శిక్షించబడతారని దండోరా వేయించాడు.

రెండు మాసాలు గడిచాయి. సునందవర్మ తన మంత్రి, సేనాధిపతి, కొంతమంది సైనికులతో కలసి వనవిహారానికి వెళ్లాడు.

పచ్చటి ప్రకృతి మధ్య రెండురోజులు గడిపి, తిరుగు ప్రయాణమయ్యాడు.

పచ్చటి పొలాల మధ్య నుంచి గుఱ్ఱాలు పరుగులు తీస్తున్నాయి. దార్లో ఎదురైన ప్రజలంతా రాజుగారికి వంగి వంగి దండాలు పెడుతున్నారు. సునందవర్మ ఠీవీగా తల ఊపుతూ ముందుకు కదులుతున్నాడు.

ఇంతలో అతని దృష్టి దూరంగా పొలంలో పనిచేసుకుంటున్న రైతు మీద పడింది. వెంటనే అతడిని పిలిపించి “నీ పేరేమిటి?” అని అడిగాడు.

“రంగడు మహారాజా!” అన్నాడు రైతు వినయంగా.

“దేశానికి మహారాజుని. నన్ను చూసి కూడా ఏమాత్రం గౌరవం చూపించకుండా నీ పనిలో మునిగిపోయావు. ఎంత ధైర్యం” అన్నాడు కోపంగా.

**శశిబాల**

# ఆనందుడి సమస్య

పూర్వం అవంతి రాజ్యంలో రామాపురం అనే గ్రామం ఉండేది. అందులో ఆనందుడు అనే యువకుడు ఉండేవాడు.

అతని పేరులోనే ఆనందం ఉంది గానీ అతను ఎప్పుడూ కోపంగా, నిరాశగా ఉండేవాడు. అతడికి ఎవరూ నచ్చేవారు కాదు. మనుషులందర్లో ఏవో తనకి నచ్చలేని లక్షణాలను మాత్రమే చూసేవాడు. అందుకే ఎవరితోనూ స్నేహం చేసేవాడు కాదు. అందరికీ దూరంగా ఒంటరిగా ఉండేవాడు.

రామాపురం గ్రామస్థులు కూడా అతడి చిరాకు మొహం చూసి దగ్గరకు వచ్చే ప్రయత్నం చేసేవారు కాదు.

పెళ్ళి చేస్తే ఆనందుడి ప్రవర్తనలో మార్పు వస్తుందేమో! అని ఆలోచించి అతడి తల్లిదండ్రులు మంచి అమ్మాయిని చూసి పెళ్ళి చేశారు. అయినా ఆనందుడి ప్రవర్తనలో ఏ మార్పూ రాలేదు. రోజూ ఏదో వంకతో భార్యతో గొడవ పడేవాడు.

ఇంక ఇలా వదిలేస్తే లాభం లేదనుకొని ఆనందుడిని తీసుకుని అతడి తల్లిదండ్రులు ఆ ఊరి గ్రామాధికారి జ్ఞానానందుడి దగ్గరకు వెళ్ళారు. ఆయన చాలా తెలివైన వాడు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే చక్కటి పరిష్కారం చూపిస్తాడని మంచి పేరుంది.

తన దగ్గరకు తీసుకుని వచ్చిన ఆనందుడి వైపు ఆయన పరిశీలనగా చూశాడు. మీ అబ్బాయిని రెండు రోజులు మా ఇంట్లో ఉంచుకుని పంపిస్తానని చెప్పి గ్రామాధికారి ఆనందుడి తల్లిదండ్రుల్ని పంపించేశాడు.

ఒక రోజంతా ఆనందుడి ప్రవర్తన గమనించాడు. రెండవ రోజు తన వంటవాడిని పిలిచి, పాతిక రకాల వంటకాలు వండించాడు. ఆనందుడికి పీట వేసి, ముందొక అరిటాకు వేసి కూర్చోబెట్టాడు. వండిన వంటకాలన్నీ చుట్టూ పేర్చాడు. నువ్వే వడ్డించుకుని, అన్ని వంటకాలూ తినమని చెప్పి గ్రామాధికారి వెళ్ళిపోయాడు.

ఆనందుడు వంటకాలన్నీ చూశాడు. నాలుగైదు పదార్థాలు తప్పించి మిగిలినవన్నీ తనకు నచ్చనివే అని అనుకున్నాడు.

**శశిబాల**

# విజయుడి సంపద

పూర్వం అనంతగిరి రాజ్యాన్ని ఆనుకుని ఒక అరణ్యం ఉండేది. శంకరాచార్యులు అనే గురువు ఆ అడవిలో ఒక పర్ణశాల ఏర్పాటు చేసుకుని, తన దగ్గరకు వచ్చే విద్యార్ధులకు విద్యాబోధన చేసేవాడు.ఆయన మంచి జ్ఞాని. ఎన్నో గ్రంథాలు, శాస్త్రాలు చదువుకున్నాడు. లోకజ్ఞానం కూడా మెండుగా ఉండేది.

ఆయన దగ్గర చదువు నేర్చుకోవడానికి దూర దూర ప్రాంతాల నుంచి ఎంతో మంది విద్యార్ధులు వస్తూండేవారు. అందులో ధనవంతుల పిల్లలు కూడా వుండేవారు. ప్రతిఫలంగా వాళ్ళ తల్లిదండ్రులు తమకు తోచినంత ధనం ఇచ్చేవారు. బియ్యం, పప్పులు మొదలైన వంటదినుసులు కూడా భక్తిగా గురువుగారికి ఇచ్చేవారు. ఏమీ ఇచ్చుకోలేని పేద పిల్లలకు ఉచితంగా విద్య అందింపబడేది.

అనంతగిరి పక్కనే ఉన్న కొసనాపురి రాజ్యంలో ఒక పెద్ద వ్యాపారి వుండేవాడు. అతడికి విజయుడు అనే కొడుకుండేవాడు. తన కొడుకుకి మంచి విద్యనందించి, గొప్ప పండితుడిని చెయ్యాలని కోరికగా ఉండేది. శంకరాచార్యుల గొప్పతనం తెలుసుకున్నాడు. కొడుకుని తీసుకుని అతడి ఆశ్రమానికి వెళ్ళాడు. శంకరాచార్చులు చదువు చెప్పడానికి అంగీకరించాడు. కొడుకుని ఆశ్రమంలో వదిలి, గురువుకి కొంతధనం ఇచ్చి వెళ్ళిపోయాడు.

విజయుడు చిన్నతనం నుంచి ఖరీదైన జీవితానికి అలవాటు పడ్డాడు. ఏది కోరుకుంటే అది వెంటనే అతడి కాళ్ళ దగ్గరకి వచ్చేది. కష్టం అంటే ఏమిటో తెలియకుండా పెరిగాడు. అలాంటి విజయుడికి ఆశ్రమ జీవితం గడపడమంటే ఎంతో కష్టంగా అనిపించసాగింది.

ఉదయాన్నే లేవడం, చన్నీళ్ళ స్నానం, ధ్యానం చేయడం, తన పనులు తానే చేసుకోవడం, క్రమశిక్షణ పాటించడం, గంటల తరబడి చదవడం తన జీవితానికి వేసిన కఠినమైన శిక్షలుగా భావించసాగాడు. 'ఇంత కష్టపడి చదివేబదులు తండ్రిలాగ వ్యాపారం చేసుకుంటే బోల్డంత ధనం సంపాదించుకోవచ్చు కదా! ఎందుకీ పనికిరాని చదువులని' రోజూ బాధపడేవాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sasi+Bala+Shaili+Publications**

* * *